కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
గురువారం 03, ఆగస్టు 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## రైతన్నలతో కలిసి రుణమాఫీ సంబరాలు చేయండి

### ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పిలుపు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమ పాలనలో రైతులకు పెద్దపీట వేస్తూ రైతులకు ఆర్థిక వెసులుబాటు కల్పిస్తూ రాష్ట్రవ్యాప్తంగా రైతన్నల కొరకు రుణమాఫీకి నిర్ణయం తీసుకొని రైతు జీవితాలలో సంతోషాలు నింపిన ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి, బిఆర్ఎస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ.. గురువారం ఖమ్మం జిల్లాలోని అన్ని గ్రామాలలో మరియు అన్ని మండల కేంద్రాలలో రైతు సోదరులతో కలిసి సంబరాలు నిర్వహించాలని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి రైతులతో ఆనందం పంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులతో కలిసి రైతు నాయకులు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పిలుపునిచ్చారు.



## ఆశాస్త్రీయ ప్రాజెక్టుల వల్లే ముంపు..

### తెలంగాణ ప్రభుత్వంపై సీఎల్పీ నేత భట్టి ధ్వజం

ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్

ఇప్పటికే నిర్మించిన కాళేశ్వరం సహా కొత్తగా కడుతున్న సీతారామ సాగర్ వంటి అశాస్త్రీయ ప్రాజెక్టుల కారణంగానే వరద ముంపు పెరిగిందని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన బుధవారం ఉదయం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తబోయే అంశాల గురించి చెప్పారు. ప్రాజెక్టుల కారణంగా పొలాలకు నీళ్లు రాకపోగా, వరద ముంపునకు గురయ్యాయని అన్నారు. ఇంజనీరింగ్ నిపుణులు రూపొందించిన డిజైన్లను కాదని, ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు స్వయంగా డిజైన్లు రూపొందించడం



వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. డిజైన్ లోపాలతో రిటెయినింగ్ వాల్ నిర్మాణం లేకపోవడం గతంలో ఎప్పుడూ వరద ముంపు లేని గ్రామాల్లోకి సైతం వరద నీరు వచ్చి చేరిందని అన్నారు. నీళ్లు, నిధులు, మిగతా 2లో..

## ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులదే కీలకపాత్ర..

- జిల్లా కలెక్టర్ వీపీ.గౌతమ్

ఖమ్మం, ఆగస్టు 2-కెరటం న్యూస్:

ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులది కీలకపాత్ర అని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులకు కలెక్టర్ మొదటి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలకు నాలుగు మిగతా 2లో..





## డోర్నకల్-మిర్యాలగూడ కొత్త బీజీ రైల్వే లైన్ అలైన్మెంట్ మార్పునకు చర్యలు

### ఎంపీ నామ రాసిన లేఖలకు రైల్వే జీఎం సమాధానం

ఖమ్మం, జూలై 02-కెరటం న్యూస్:

ఖమ్మం జిల్లా ప్రజలకు, రైతులకు ఎంతో నష్ట దాయకంగా పరిణమించిన డోర్నకల్ – మిర్యాలగూడ నూతన రైల్వే లైన్ అలైన్మెంట్ మార్పు అంశాన్ని పునః పరిశీలిస్తామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అనిల్ కుమార్ జైన్ తెలియజేశారని బీ ఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ మిగతా 2లో..



# ఆశాస్త్రీయ ప్రాజెక్టుల వల్లే ముంపు..

(మొదటిపేజీ తరువాయి..)

నియామకాలు అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి సాధించుకుంటే, వాటిలో ఏదీ నిజం కాలేదని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా రైతాంగ సమస్యలు, మహిళల సమస్యలు అలాగే ఉన్నాయని, డ్వాక్రా సంఘాలకు కొనసాగుతున్న రాయితీలు, సబ్సిడీలను కూడా తొలగించారని భట్టి ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పూర్తిగా పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు.

వృత్తులపై ఆధారపడ్డ బలహీనవర్గాల జీవితాలు చాలా ఇబ్బందికరంగా ఉన్నాయని, వృత్తులకు సాంకేతికత జోడించేందుకు కూడా అవకాశం లేకుండా చేశారని ఆరోపించారు. ఫలితంగా వృత్తి పని చేసుకోలేక, ఉద్యోగాలు లేక తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఏ లక్ష్యాల కోసం తెలంగాణ ప్రజలు పోరాడి రాష్ట్రాన్ని సాధించుకున్నారో అవేవీ నెరవేరడం లేదని అన్నారు. ప్రత్యేక రాష్ట్రంలో తొమ్మిదేళ్ల రాబడి ఎటుపోయిందో తెలియదని, చివరకు రూ. 5 లక్షల కోట్లు అప్పు మాత్రం మిగిలిందని అన్నారు. ఈ అంశాలన్నీ సభలో లేవనెత్తుతామన్నారు. విపత్తులు, వరదల నిర్వహణలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా నిర్వీర్యమైందని భట్టి విక్రమార్క ఆరోపించారు. యంత్రాంగాన్ని ప్రభుత్వమే నిర్వీర్యం చేసి, స్తబ్దుగా మార్చేసిందని అన్నారు. పనిచేసే కొన్ని విభాగాలు బీఆర్ఎస్ సైనికులుగా మారిపోయారని విమర్శించారు. అందుకే వాతావరణ శాఖ హెచ్చరికలు ఉన్నప్పటికీ.. ప్రజల్ని అప్రమత్తం చేయలేకపోయారని, ఫలితంగా మరణాలు, ఆస్తి నష్టం చోటుచేసుకుందని విమర్శించారు.

మరోవైపు ఇతర పార్టీల నుంచి నేతలు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరుతున్నారని భట్టి తెలిపారు. బీఆర్ఎస్ సహా వివిధ పార్టీల్లో స్వేచ్ఛ, అంతర్గత ప్రజాస్వామ్యం ఏమాత్రం లేదని, అందుకే నేతలు ఆయా పార్టీలు వీడి తమ దగ్గరకు వస్తున్నారని చెప్పారు. అయితే కొత్తగా చేరే నేతలకు సీట్లు, టికెట్ల హామీలు ఏమీ ఉండవని.. టికెట్ల కేటాయింపు పూర్తిగా శాస్త్రీయంగా సర్వేలు, అధ్యయనాలు చేసి అభ్యర్థి విజయావకాశాలను బేరీజు వేసుకుని అధిష్టానం నిర్ణయిస్తుందని భట్టి తెలిపారు. పార్టీలో అనైక్యత ఏమీ లేదని, తమ పార్టీ వ్యక్తుల మీద కాదు, సిద్ధాంతం మీద నడిచే పార్టీ అని ఆయన వ్యాఖ్యానించారు. షర్మిల పార్టీ విలీనంపై విలేకరులు ప్రశ్నించగా.. వార్తల్లో కథనాల ద్వారా తనకు తెలిసిందని అన్నారు. పార్టీల విలీనం అంశం అధిష్టానం పరిధిలోని అంశం అని, అంతకు మించి తన వద్ద సమాచారం లేదని అన్నారు.

## డోర్నకల్-మిర్యాలగూడ కొత్త బీజీ రైల్వే లైన్ అలైన్మెంట్ మార్పునకు చర్యలు

(మొదటిపేజీ తరువాయి..)


సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈమేరకు రైల్వే జీఎం నుంచి తనకు ప్రత్యేకించి లేఖ అందిందని నామ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాకు ఎటువంటి ఉపయోగం లేని ఈ రైల్వే లైన్ ను ఖమ్మం జిల్లాతో సంబంధం లేకుండా బయట నుంచి తీసుకెళితే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, ఈ కొత్త రైల్వే లైన్ వల్ల ఖమ్మం జిల్లాకు చెందిన రైతాంగం, ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లోను ఈ నూతన రైల్వే మార్గాన్ని ఖమ్మం జిల్లాలో అనుమతించే ప్రసక్తే లేదని ఖరా ఖండిగా చెబుతూ నామ గతంలో రైల్వే మంత్రిని, రైల్వే బోర్డు చైర్మన్‌ను, జనరల్ మేనేజర్‌ను కలిసి, లేఖలు అందజేసిన సంగతి తెలిసిందే. ఎంపీ నామ అందజేసిన లేఖలను పరిశీలించిన రైల్వే జీఎం తాజాగా తిరుగు సమాధానం ఇచ్చారు. ఎంపీ నామ తాజాగా చేసిన సూచనలను పరిగణలోకి తీసుకుని, సమస్య పరిష్కరిస్తామని రైల్వే జీఎం సమాధానం ఇచ్చారు. ఇప్పటికే జాతీయ రహదారులు, నాగార్జున సాగర్, ఇతర వాటి వల్ల రైతులు తమ విలువైన భూములను కోల్పోయి, నష్టపోయారని, మళ్లీ ఇప్పుడు తమ విలువైన భూములను కోల్పోయి, నష్టపోయారని, మళ్లీ ఇప్పుడు ఈ కొత్త రైలు మార్గం వల్ల తమ విలువైన భూములను కోల్పోవడానికి సిద్దంగా లేరని నామ రైల్వే జీఎం దృష్టికి తీసుకెళ్ళారు. రైలు మార్గం ప్రతిపాదించిన ఏరియాల్లోని భూములు ఎంతో విలువైనవని, రియల్ ఎస్టేట్ వెంచర్లు, పేదల ఇండ్లు భూముల్లో ఉన్నాయని తెలిపారు. తాను మొదటి నుంచి కూడా జిల్లాలో ఈ రైలు మార్గానికి వ్యతిరేకమని చెబుతూనే ఉన్నానని చెప్పారు. గతంలో జరిగిన దిశ సమావేశంలో కూడా ఈ విషయమై సంబంధింత రైల్వే అధికారులను పిలిపించి, మాట్లాడడం జరిగిందని, ఖమ్మం జిల్లాతో సంబంధం లేకుండా బయట నుంచి ఈ నూతన రైలు మార్గాన్ని నిర్మించుకోవచ్చని తాను స్వయంగా రైల్వే మంత్రిని కలసి స్పష్టం చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పటికే పలుమార్లు రైల్వే మంత్రితోను, సంబంధిత రైల్వే ఉన్నతాధికారులతోను ఈ విషయమై చర్చించడం జరిగిందని నామ చెప్పారు. ఖమ్మం జిల్లా ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేని ఈ కొత్త రైల్వే లైన్ ఖమ్మం జిల్లాకు అవసరం లేదని తాను ఖరా ఖండిగా రైల్వే మంత్రికి, రైల్వే బోర్డు చైర్మన్ కు , జనరల్ మేనేజర్ కు స్పష్టం చేయడం జరిగిందన్నారు. ప్రజల అభీష్టమే తన అభిమతమని ప్రజలకు నష్టం జరిగే దేనిని సహించనని నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

## 2023-25 సంవత్సరాలకు ఏ4 రిటైల్ షాపుల లైసెన్స్ ప్రక్రియను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

**ఖమ్మం, ఆగస్టు 2-కెరటం న్యూస్:**

2023-25 సంవత్సరాలకు ఏ4 రిటైల్ షాపుల లైసెన్స్ ప్రక్రియను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో ఏ4 రిటైల్ షాపుల లైసెన్స్ లపై ప్రక్రియపై సీఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 2023-25 నకు గాను షెడ్యూల్ విడుదల చేసినట్లు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్లు గౌడ, ఎస్సి, ఎస్టీలకు కేటాయించే షాపుల లాటరీలు తీయాలన్నారు. ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని, ప్రక్రియ మొత్తం వీడియోగ్రఫీ చేయాలని ఆమె అన్నారు. ఈ నెల 4 న నోటిఫికేషన్ విడుదల చేసి, అదే రోజు నుండి ఈ నెల 18 సాయంత్రం 6.00 గంటల వరకు అన్ని పని దినాలలో దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. లైసెన్సుల లాటరీ ప్రక్రియ ఈ నెల 21న చేపట్టాలని సీఎస్ తెలిపారు. ఏ4 రిటైల్ షాపులకు ఎక్సైజ్ ట్యాక్స్ మొదటి వాయిదా మొత్తం ఈ నెల 21, 22 తేదీల్లో చెల్లించాల్సి ఉంటుందని, నవంబర్ 30 నుండి కొత్త షాపులకు స్టాక్ విడుదల చేయ నున్నట్లు, డిసెంబర్ 1 నుండి షాపులు ప్రారంభం కానున్నట్లు ఆమె అన్నారు. ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల మేరకు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ కలెక్టర్లను ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ఆదేశాలు గ్రహించినట్లు ఆదేశాల మేరకు ఏ4 రిటైల్ షాపుల కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 122 ఏ4 రిటైల్ షాపులకు గాను 18 గౌడలకు, 14 ఎస్సి లకు, 8 ఎస్టీ లకు, 82 జనరల్‌కు కేటాయించినట్లు ఆయన అన్నారు. గౌడ, ఎస్సి, ఎస్టీ లకు షాపుల కేటాయింపుకు గురువారం లాటరీ ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం ప్రక్రియ అంతయూ పారదర్శకంగా చేపట్టి, పూర్తిచేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కృష్ణా నాయక్, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులదే కీలకపాత్ర..

(మొదటిపేజీ తరువాయి..)

నెలల ముందుగా సెక్టార్ అధికారుల నియామకం చేసి, వారికి శిక్షణ ఇవ్వాలని ఎన్నికల సంఘం మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. సెక్టార్ అధికారులు రిటర్నింగ్ అధికారులకు కేటాయించబడతారన్నారు. సెక్టార్ అధికారులు, రిటర్నింగ్ అధికారికి క్షేత్ర స్థాయిలో కళ్ళు, చెవుల లాంటి వారన్నారు. ఒక్కో రిటర్నింగ్ అధికారి క్రింద 20 నుండి 30 సెక్టార్లు వుంటాయని, ఒక్కో సెక్టార్ అధికారికి 10 నుండి 20 పోలింగ్ కేంద్రాల పరిధి ఉంటుందని అన్నారు. సెక్టార్ అధికారులకు ఎన్నికల సమయంలో మెజిస్టీరియల్ అధికారాలు ఇస్తారన్నారు. సెక్టార్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించాలని వసతులు, ఓటర్లకు అనుకూలతలు పరిశీలించాలని అన్నారు. తమ పరిధిలోని ప్రాంతంలో సోషల్, కమ్యూనిటీ, పొలిటికల్, లా అండ్ ఆర్డర్ పరిస్థితులు ఎలా ఉన్నాయో చూడాలన్నారు. బూత్ లెవల్ అధికారులు, తహసీల్దార్, ఎంపిడివో, ఎస్హెచ్ఓలను పరిచయం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో రాజకీయ పక్షాలతో సమావేశం నిర్వహించి, సమస్యలు చర్చించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఎంతో ముఖ్యమని, ఎన్నికలకు ఎలక్టోరల్, ఇవిఎం, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ సిబ్బంది కీలకమని కలెక్టర్ అన్నారు. ప్రతి ఎన్నికలు క్రొత్తగానే చూడాలని, ఏ దశలో ఎటువంటి తప్పిదాలకు ఆస్కారం ఇవ్వకూడదని, ప్రతి దశను సీరియస్ గా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియ, ఇవిఎంల నిర్వహణపై సెక్టార్ అధికారులకు అవగాహన కల్పించి, ఇవిఎం లపై హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, మధుసూదన్ నాయక్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభి, కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియపై చర్యలు

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్

**ఖమ్మం, ఆగస్టు 2-కెరటం న్యూస్:**

పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియపై చర్యలు చేపడుతున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్, వైరా తహసీల్దార్ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్‌పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ చేపడుతున్నట్టు తెలిపారు. వైరా నియోజకవర్గంలో 252 పోలింగ్ కేంద్రాలు వున్నాయని, వీటిలో 7 కేంద్రాల స్థల మార్పుకు ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. పోలింగ్ కేంద్రాల విషయమై సమస్యలు ఉంటే వెంటనే దృష్టికి తేవాలన్నారు. ఈవియంలపై ప్రతిఒక్కరికి స్పష్టమైన అవగాహన కల్పించే దిశగా మొబైల్, డిమాన్స్ట్రేషన్ కేంద్రాల ద్వారా ప్రత్యక్షంగా అవగాహనను కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. అర్హత గల ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకొనేలా చైతన్యం తేవాలన్నారు. ఈ సమావేశంలో వైరా ఉప తహసీల్దార్ రాము, అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# వైరాలో బాణోత్ మదన్‌లాల్ పర్యటన

## పలువురుని పరామర్శించిన మదన్ లాల్



**వైరా, కెరటం న్యూస్**

వైరా మండలం పాలడుగు తాడిపూడి గ్రామలలో బుధవారం వైరా మాజీ శాసన సభ్యులు బాణోత్ మదన్ లాల్ పర్యటించారు. పాలడుగు గ్రామంలో రోడ్డు ప్రమాదంలో ఘయపడిన ఓర్సు రాకేష్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఓర్సు చిన్న వెంకటేశ్వర్లు అనారోగ్యం తో బాధ పడుతున్న విషయం తెలుసుకున్న మదన్ లాల్ అక్కడికి వెళ్ళి వెంకటేశ్వర్లు ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. తమ్మరపు భాస్కర్ రావు ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. తాడిపూడి గ్రామం లో అనారోగ్యం తో హాస్పటల్ లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన తాతా వెంకటేశ్వరరావు ను పరామర్శించిన మదన్ లాల్ వెంకటేశ్వరరావు ఆరోగ్య పరిస్థితిని తాతా నిర్మల ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడురి రామారావు, మాదినేని ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, ఇరుపార్థపు భాస్కర్ రావు, గుజ్జర్లపుడి దేవ రాజు, దోంతేబోయన గోపి, రాజు, కొసురి రామకృష్ణ, అదురి ప్రేమ్ కుమార్, యంద్రతి గోపాలరావు, ఏలురి నరసింహారావు, నల్లమోతు లక్ష్మి నారాయణ, ఇలారపు వాసు, ఓంకార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు సద్వినియోగం చేసుకోవాలి



## పశువైద్యాధికారి డాక్టర్ సంజయ్ రెడ్డి

**నేలకొండపల్లి:** గాలికుంటు, లంపి వ్యాధి నివారణ టీకాలను రైతులు చేసుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ రాజేష్ అన్నారు. బుధవారం మండలంలోని రాజేశ్వరపురం గ్రామంలో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ వజ్జా రమ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో పశువులకు వివిధ రకాల వైరస్ల ద్వారా గాలికుంటు, లంపి వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. ఈ వ్యాధుల వల్ల పశువుల్లో పాల దిగుబడి బాగా తగ్గిపోవడంతో పాటు చూడు పశువులు ఈడ్చుకుపోతాయని, ఎద్దులు పని చేసే సామర్థ్యాన్ని కోల్పోతాయన్నారు. తెల్లజాతి పశువులకు లంపి చర్మవ్యాధి వ్యాపించి రైతుకు తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. ఈ వ్యాధుల నుండి పశువులను రక్షించేందుకు ప్రతి రైతు తప్పనిసరిగా సంబంధిత టీకాలను వేయించుకోవాలన్నారు. ఆవు జాతి, గేదెజాతి పశువులలో వ్యాపించే నట్టల నివారణ మందులను కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాజేశ్వరపురం గ్రామంలో 32 తెల్లజాతి పశువులకు, 213 గేదజాతి పశువులకు గాలికుంటు, లంపి వ్యాధి టీకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఆగస్టు చివరి వరకు టీకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకుడు టీ మురళి, గోపాలమిత్రులు నరేష్, తాజ్ పాషా, పాండురంగయ్య, విఎల్ఓ విశాలాక్షి పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేశారు.

### కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది..

# ప్రజారంజక పాలన ఇస్తుంది

**గువ్వలగూడెంలో గడప గడపకు కాంగ్రెస్ మ్యానిఫెస్టో**

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రామసహాయం మాధవీ రెడ్డి**





**వనం నాగయ్య, కెరటం న్యూస్**

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి గారి మరియు కేంద్ర మాజీ మంత్రివర్యులు శ్రీమతి రేణుకా చౌదరి గారి అదేశాలతో పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం గువ్వల గూడెం గ్రామం లో ఇంటింటి కి వెల్లి కాంగ్రెస్ మ్యానిఫాస్టో ను వివరించి రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి తెలంగాణా రాష్ట్రము లో మరియు కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చే లా ఆశీర్వాదించాలని కోరుతూ అందరికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైపల్యాలను, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక అమలు చేయబోయే అభివృద్ధి సంక్షేమ పధకాల వివరాల తో కూడిన కరపత్రాలను ప్రజలకు అందించి, కెసిఆర్, మోడీ ల బూటకపు హామీలను నమ్మి మరోసారి మోసపోవద్దని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి ప్రజారంజక పాలన ఇస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి రామసహాయం మాధవీ రెడ్డి అన్నారు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కందుల గురునాధ రావు, కుక్కల హనుమంత రావు, తుళ్లూరు కోటయ్య మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### గతంలో కొనసాగిన జీకే బంజర డోర్నకల్ రూట్

# బస్సులు కొనసాగించాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టీ.ప్రవీణ్

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

జీకే బంజార డోర్నకల్ రూట్‌లో గతంలో కొనసాగిన బస్సులను కొనసాగించాలని డిఎం ఆఫీస్ ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన చేపట్టారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ గతంలో ఈ రూట్లో బస్సులు కొనసాగాయని ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే ఆర్టీసీ అధికారులు ఈ బస్సులను ఆపేస్తున్నారని మళ్ళీ విద్యార్థులు ఏదో నిరసన కార్యక్రమం చేపట్టడం లేదా అందజేస్తే బస్సులను నడుపుతున్నారని ఈ రూట్లో కోయిచులక కోటపాడు చిమ్మపూడి పాపటపల్లి పలు గ్రామాలకు చెందిన విద్యార్థులు వందమందికి పైగా రోజు విద్యాభ్యాసన కోసం ఖమ్మం కు వస్తున్నారని బస్సులను ఆర్టీసీ అధికారులు ఆపేయడం వలన విద్యార్థులు నానా అవస్థలకు గురవుతున్నారని ఆయన తెలియజేశారు ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ ని ఫోన్లో సంప్రదించగా తప్పకుండా సమస్యను పరిష్కరిస్తామని త్వరలోనే బస్సును ఏర్పాటు చేస్తామని ఆయన తెలియజేశారు ఆ భరోసాతో నిరసనని ముగించినట్లు విద్యార్థులు తెలిపారు కాబట్టి రెండు మూడు రోజుల్లో బస్సును ఏర్పాటు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులు సాధిక్, లక్ష్మి, రమ్య, యాకూబ్ పాషా, వెంకటేష్, శ్రీను, మురళి, నందు, మహేష్, వీరబాబు, ఉపేంద్ర చారి, వంశీ, సంజు, నీరజ్, రఘు, సాగర్, తదితరులు పాల్గొన్నారు.




# లే-అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా, నిబంధనల మేరకు పూర్తి చేయాలి

**ఖమ్మం, ఆగస్టు 2-కెరటం న్యూస్:**

లే-అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా, నిబంధనల మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ, వైరా, మధిర మునిసిపాలిటీ, సుడా పరిధిలో లే-అవుట్ ఆమోదం కొరకై అందిన (22) దరఖాస్తులను కమిటీ సమావేశంలో పరిశీలించారు. నిబంధనల మేరకు సమర్పించబడిన దరఖాస్తులను కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో లే-అవుట్ల ఆమోదం కొరకు రెవెన్యూ, విద్యుత్, ఇర్రిగేషన్, రోడ్లు భవనాల, టౌన్ ప్లానింగ్ తదితర అనుబంధ శాఖల నుండి అనుమతులకై సమర్పించిన దరఖాస్తులను ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి, స్థల పరిశీలన చేసిన మీదట 21 రోజుల లోపు అనుమతులను జారీ చేయాలని తదనుగుణంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించడం జరుగుతుందని అన్నారు. గ్రీనరీ కొరకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకొని మొక్కలు నాటాలన్నారు. లేఅవుట్ డెవలపర్స్ కూడా నిబంధనల మేరకు చట్టబద్దంగా సమగ్ర ప్రణాళికబద్దంగా ల్యాండ్ డెవలప్మెంట్ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, మునిసిపల్, ఆర్అండ్‌బి, పీఆర్, ఇర్రిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

